

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## వక్ఫ్‌బోర్డ్ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఉత్సవం



**అనుమసముద్రంపేట, సెప్టెంబర్17,ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండల కేంద్రం రహమతాబాద్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీహజరత్‌సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్‌రసూల్ మా హబీబా అమ్మాజాన్(దొరసానమ్మ) గంధమహోత్సవపు జెండా ఉత్సవం (నిషాన్) ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉర్దూ కాలమానం ప్రకారం రబ్బీపులవ్వల్ నెలపొడుపును చూసి స్టేట్ వక్ఫ్‌బోర్డ్ ప్రత్యేకాధికారి ఇంతియాజ్ అహ్మద్ ఐఎఎస్ ఆదేశాల మేరకు దర్గా వక్ఫ్‌బోర్డ్ ఇఒ మహ్మద్ హుసేన్ ఆధ్వర్యంలో వక్ఫ్‌బోర్డ్ ఆఫీస్ నుండి జెండాను భక్తిశ్రద్ధలతో ఫకీర్ల జరుబులు నాతీయ గాయకులు , బాణాసంచా కాలుస్తూ దర్గా ఆఫీసు నుండి పురవీధుల గుండా నగరఖానావద్దకు చేర్చి జెండా కట్టపై జెండాను ప్రతిష్టింపజేసి ప్రత్యేక సలాములు పొడిఫాతిహా చదివారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు. జెండా ఉత్సవాన్ని తిలకించడానికి స్థానికులతోపాటు పలు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో దర్గా సజ్జాదనషీన్, వారి కుమారులు జునేద్‌పాష, ఇమ్రాన్‌పాష, నాత్‌ఖాన్ సందానిబాష, ఖలీల్ , మొహిద్దీన్, దర్గా సిబ్బంది పాల్గొన్నారు.

## రామనారాయణరెడ్డితో శ్రీధర్‌రెడ్డి భేటీ



**నెల్లూరు సెప్టెంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డితో తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నగరంలోని సంతపేటలో ఉన్న ఆనం రామనారాయణరెడ్డి నివాసానికి వెళ్ళి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణరెడ్డి శ్రీధర్‌రెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై చాలాసేపు వారిద్దరు చర్చించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. అనంతరం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేశారని, ఈ విషయంలో న్యాయమే గెలుస్తుందన్నారు. వినాయకచవితిని సందర్భంగా ఆ విఘ్నేశ్వరుడి దీవెనలతో త్వరగా విడుదల కావాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన అందించేందుకు చంద్రబాబు ముందుకుసాగితే తామంతా ఆయన వెంట సైనికుల్లా నడిచేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. టీడీపీ జనసేన కలయికతో వైసీపీ పార్టీలకి తిలోదకాలు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ అరెస్టును నిరసిస్తూ టీడీపీ జనసేన, సీపీఎం పెద్దఎత్తున ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబుని విడుదల చేసేంతవరకు నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామన్నారు.



వినాయకచవితి సందర్భంగా నెల్లూరు నగరంలో ఆదివారం సోమవారం సందడి వాతావరణం నెలకొంది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి భారీ వినాయకప్రతిమలు కొనుగోలు చేసి తీసుకెళ్లారు.నగరంలో పలు సెంటర్లలో చవితికి సంబంధించి పూజాసామగ్రిని విక్రయిస్తుండగా వాటిని కొనుగోలు చేసేందుకు బారులు తీరడంతో సాయంత్రం పలు చోట్ల ట్రాఫిక్ స్తంభించింది.

ఫోటోలు: నందా మాల్యాద్రి







## ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు



**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 17, ప్రభాతవార్త** వినాయక చవితి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నెల్లూరు ప్రజలు, వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు, అబిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. గణేశుడి ఆశీర్వాదం ప్రతి సవాలులో మార్గనిర్ధేశం చేస్తుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ అందరి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రతి ఒక్కరూ మట్టి గణపయ్యను పూజించాలని సూచించారు. చేసే ప్రతికార్యం ఆ వినాయకుడి ఆశీస్సులతో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# అధికారాన్ని అడ్డంపెట్టుకుని అవినీతికి పాల్పడిన చంద్రబాబు




**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 17, ప్రభాతవార్త** అధికారాన్ని అడ్డం పెట్టుకుని వేల కోట్ల అవినీతికి చంద్రబాబు పాల్పడ్డారని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. నెల్లూరు వైసీపీ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాధనాన్ని కొల్లగొట్టిన చంద్రబాబు అరెస్టు కావడాన్ని వ్యతిరేకిస్తూ టీడీపీ శ్రేణులు న్యాయ వ్యవస్థను కించపరచడం సమంజసం కాదన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజమండ్రి జైలుకు వెళ్లి మరి ప్యాకేజీ మాట్లాడుకున్నారని ఎద్దేవ చేశారు. చివరికి రాజమండ్రి జైలు సూపరింటెండెంట్ రాహుల్ సెలవుపై వెళ్తే అసత్య కథనాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబును బయటకు తెచ్చే లాయర్ల కోసం లోకేష్ ఢిల్లీ వెళ్లారన్నారు. చంద్రబాబు అవినీతిపై కోర్టు సాక్షాధారాలు పరిశీలించిన తర్వాతే రిమాండ్ విధించిందన్నారు. సీఐడీనీ, ప్రభుత్వాన్ని, న్యాయ వ్యవస్థను నిందించడం దుర్మార్గమైన చర్య అన్నారు. 14 ఏళ్ల అధికారంలో ఉన్న టీడీపీ రాజ్యాంగ వ్యవస్థలను అపహాస్యం చేయడం సరికాదన్నారు. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు అడ్డంగా దొరికారని రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని విమర్శించారు. చంద్రబాబు దోచుకున్నారని ప్రజలు విశ్వసిస్తున్నారు కాబట్టే రాష్ట్రంలో ప్రజలెవ్వరూ నిరసనల్లో పాల్గొనటం లేదన్నారు. సొంత పార్టీశ్రేణులే స్పందించని స్థితిలో టీడీపీ ఉందన్నారు. స్కిల్ స్కామ్ అవినీతి చంద్రబాబు కుటుంబానికి సైతం చుట్టుకుంటుందని కుటుంబ సభ్యులు భయపడుతున్నారన్నారు. నిర్మాతల దగ్గర రెమ్యునరేషన్ తీసుకుని కెమెరా ముందు నటించే పవన్ కళ్యాణ్ చంద్రబాబు దగ్గర ప్యాకేజీలు తీసుకుని ప్రజల దగ్గర మాట్లాడుతున్నారని విమర్శించారు. బాలకృష్ణను మధ్యవర్తిగా పెట్టుకుని పవన్ జైలులో డీల్ మాట్లాడుకున్నారన్నారు. జనం అంతా జగన్ వెంట ఉంటే.. జనసేనాని చంద్రబాబుతో వెళ్లారన్నారు. నాలుగు శాతం కూడా ఓట్లు లేని పవన్ కళ్యాణ్ వైఎస్సార్‌సీపీని అడ్డుకుంటానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పవన్ కళ్యాణ్‌కు రాజకీయ పరిణితి లేదని అర్ధమవుతుందని తెలిపారు.

# పోలీసుల అణచివేత దోరణికి నిరసనగా అఖిలపక్షపార్టీల రౌండ్‌టేబుల్ సమావేశం




**నెల్లూరు,సెప్టెంబరు17 ప్రభాతవార్త-విద్య** రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలు, పోలీసులు ప్రతిపక్ష పార్టీలపై చేస్తున్న అణచివేత దోరణిలకు నిరసనగా ఆదివారం నగరంలోని స్థానిక సంతపేట సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశాని ౨ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన పూర్తిగా నియంతలపు తలపిస్తుందన్నారు. ప్రజా వ్యతిరేఖ విధానాలను చేస్తూ సంక్షేమం పేరుతో ఖజానాని ఖాళీ చేశారని ఆరోపించారు. సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం. మోహనరావు మాట్లాడుతు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపిన వారిపై అక్రమంగా కేసులు బనాయించటం దారుణమన్నారు. 70 ఏళ్ల వయస్సులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును పోలీసులు అరెస్టు చేసినతీరు దారుణమన్నారు. పోలీసుల అక్రమ అరెస్టులో ఉద్యమాలను ఆపలేరని హితవుపలికారు. జనసన జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల కిషోర్ మాట్లాడుతు ప్రజా సమస్యలపై పోరాడేందుకు పిలుపు నిస్తే పోలీసులు తమను ముందస్తుగానే హౌస్‌అరెస్టులు చేయటం ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేయటమేనని దుయ్యట్టారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, వైకాపా నాయకులు చేస్తున్న అవినీతి ఇసుక అక్రమ రవాణా, మైనింగ్ వంటి వాటిని అడ్డుకుని అధికారులు సాక్ష్యాలతో సహా చూపిస్తే వారిని వదిలేని అన్యాయాన్ని ఎదిరించిన తమపై కేసులు పెడతామని బెదిరించటం, దొంగ కేసులు పెట్టించటం జరిగిందన్నారు. ఎవరెన్ని బెదిరింపులు బెదిరించినా జనసేన భయపడేది లేదని ప్రజా సంక్షేమం కోసం ఎంత దూరమైనా వెళతామని హెచ్చరించారు. చంద్రబాబును అరెస్టు చేసిన తీరుభాదారకరమని, ప్రజలు అన్నీ నిశితంగాపరిశీలస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైకాపాకు తగిన బుద్దిచెప్పేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజా వ్యతిరేఖ విధానాలను అందరూ ఉమ్మడిగా ఎదిరించాలని నాయకులు పేరొ ౌన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బూధాటి రాజయ్య, సిపిఐ సీనియర్ నాయకులు రామరాజు, ఐఎన్ ఎల్ అధ్యక్షులు సయ ్మద్ సమీ, షబ్బీర్, ఎస్‌డిపిఐ నాయకులు జియా, నందయ్య, షాన్‌వాజ్, మున్నా, సిరాజ్, మస్తాన్, రమణయ్య, రామకృష్ణతదితరులు పాల్గొన్నారు.

## జాతీస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో స్కాలర్ స్కాల్లెర్స్ విద్యార్ధిని ప్రతిభ



**నెల్లూరు,సెప్టెంబరు17 ప్రభాతవార్త-విద ్య** నగరంలోని స్థానిక రంగనాయకులపేట సోమిశెట్టి కళ్యాళమండపంలో ఆదివారం నిర్వహించిన కెన్ షితో రూ నేషనల్ లెవెల్ కరాటే చాంపియన్‌షిప్ 2023 లో జూనియర్స్ విభాగంలో స్కాలర్ స్కాల్లెర్స్ పాఠశాల విద్యార్థిని వేద అక్షయ అత్యంత ప్రతిభ కనపరిచి ద్వితీయస్థానాన్ని దక్కించుకోవంతోపాటూ సిల్వర్ మెడల్‌ని సొంతం చేసుకుని సత్తా చాటింది. ఈ సంద్భంగా స్థానిక పాఠశాలలో విద్యార్థినికి అభినంద కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పద్మజ మాట్లాడుతు జాతీయ స్థాయిలో పోటీల్లో సుమారు 8 రాష్ట్రాలనుండి 600మందికి పైగా క్రీడాకారులు వివిధ విభాగాల్లో పోటీల్లో పాల్గొనటం జరిగిందన్నారు. తమ విద్యార్థిని జాతీయస్థాయిలో రెండవ స్థానాన్ని సాధించటం జిల్లాకే గర్వకారణమని రానున్న రోజుల్లో వేద అక్షయ మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. అనంతరం చిన్నారికి పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గడపగపడకు మన ప్రభుత్వం ద్వారా గ్రామీణప్రాంతాల అభివృద్ధి



**మర్రిపాడు,సెప్టెంబర్17,ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులు , అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు చేరుతున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు ఆయా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభ్తువం కార్యక్రమంలో నందవరం సచివాలయం పరిధిలో ఆదివారం రెండవరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజా ప్రతినిధులు , నాయకులు ఘనస్వాగతం పలికారు. తొలుత నందవరం చెరువుకట్ట వద్ద దాతల సహకారంతో నిర్మించిన ఆర్ఒ వాటర్‌ప్లాంట్‌ను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం పట్ల దాతలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. నందవరం ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో పర్యటించారు. నందవరంలో ప్రజలు తమ ఇంటి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గాన్ని నుడా పరిధిలోకి చేర్చడం ద్వారా 15వేల గృహాలు మంజూరయ్యాన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి గ్రామ స్వపరిపాలన తీసుకురావడంలో భాగంగా సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా ప్రతి ఇంటికి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు ఎలాంటి లోపాలు లేకుండా అందచేశారన్నారు. ఈ వ్యవస్థలను మరింత పటిష్టం చేసి గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం నందవరంలోని దర్గా వద్ద ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈసందర్భంగా పకీర్లు తమకు కులధృవీకరణ పత్రాల మంజూరు సమస్యను జిలా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, మండల మాజీ ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాసులునాయుడు, జెఇఎస్‌కన్వీనర్ ఎ.మోహన్‌రెడ్డి, భీమవరం పిఎసిఎస్ చైర్మెన్ ఎస్.మాధవరెడ్డి, ఇన్‌చార్ ్జ ఎంపిడిఒ ఎస్.మస్తాన్‌ఖాన్, ఎస్ఐ ఎం.విశ్వనాధరెడ్డి, సర్పంచ్ ఇ.సుబ్బమ్మ, ఎంపిటిసి సభ్యులు ఎన్.ప్రసాద్, స్థానిక నాయకులు కృష్ణారెడ్డి, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 17, ప్రభాతవార్త** జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్‌కు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు కార్పొరేటర్ మొయిల్లా గౌరీ, కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, నూనె మల్లిఖారుజన యాదవ్, విష్ణు, పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్రంలో రాజ్యాంగానికి విలువే లేకుండాపోయింది



**కావలి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త** ఆంధ్ర రాష్ట్రంలో రాజ్యాంగానికి విలువే లేకుండా పోయిందని, రాష్ట్రం ఒక ఫ్యాక్షనిస్ట్ అయిన సియం జగన్మోహన్‌రెడ్డి చేతిలో చితికిపోయిందని మాజీ మంత్రి, టిడిని పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కావలి టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో 5వ రోజు జరుగుతున్న రిలేనిరాహారదీక్ష శిబిరంలో సోమిరెడ్డి పాల్గొన్నారు. మాలేపాటికి, టిడిపి నాయకులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. నారా చంద్రబాబునాయుడుకు 45 సంవత్సరాల రాజకీయ చరిత్ర వుందన్నారు. మచ్చలేని మా నాయకుడుపై నిందలు వేశారన్నారు. పచ్చి అబద్దాలతో ఒక్క ఛాన్స్ అని చెప్పి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరంలో కొండను తవ్వి ఎలుకను పట్టలేకపోయా రన్నారు. 371 కోట్లు అని పచ్చి అబద్దాల నిందలు చంద్రబాబునాయుడుపై వేస్తున్నారన్నారు. ఎఫ్ఐఆర్ కట్టకుండా ఏ విధంగా చంద్రబాబుని అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. గుజరాత్ నుంచి మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల వరకు స్కిల్ డెవలప్‌మెంట్ జరిగిందని స్కిల్ డెవలప్‌మెంట్ డిజైన్ టెక్ ఎండి చెప్పడం జరిగింద న్నారు. ఇటువంటి పరిస్థితి ఎప్పుడు కూడా చూడలేదన్నారు. 2 లక్షల 15 వేల మందికి శిక్షణం ఇవ్వడం జరిగిందని తెలిపారు. నన్ను కూడా సిఐడి జైలుకు పంపించి 2 5 రోజులకు బయటకు రావడం జరిగిందని తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దీనికి సియం జగన్మోహన్‌రెడ్డి మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరి కలు చేశారు. టిడిపి నేతలు, జనసేన నేతలు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడ్ని కక్ష సాధింపుతోనే అరెస్టు చేశారు

**- కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి**



**బుచ్చి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** చంద్రబాబునాయుడ్ని కావాలనే జగన్‌మోహన్‌రెడ్డి కక్షసాధింపుతో అరెస్టు చేశారని కోవూరు నియోజకర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించారు.బుచ్చిరెడ్డిపాళెంలో జరిగిన విలేఖర్ల సమావేశం ఆయన మాట్లాడుతు ప్రపంచ వ్యాప్తంగా నారాచంద్రబాబునాయుడు అరెస్టుని ప్రజలు ఖండిస్తున్నారని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ప్రజలలో రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక జగన్‌మోహన్‌రెడ్డి అడుగగడుగున ఆటంకాలు కల్పిస్తున్నారని ఆయన విమర్శించారు. యువగళాన్ని అడ్డుకున్నాడు,చంద్రబాబు పర్యటనను అడ్డుకున్నాడని ఆయన స్పష్టం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో చంద్రబాబునాయుడు అడ్డుకొని వుంటే జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేసేవాడా అని ప్రశ్నించారు. ఐటెక్ రంగాన్ని అనూహ్య రీతిలో అభివృద్ధి చేసిన గొప్పనాయకుడు చంద్రబాబునాయుడు అని ఆయన ప్రశంసించారు.ఇతర రాష్ట్రాలలో,ఇతర దేశాలలో చంద్రబాబునాయుడు కీర్తిని కీర్తిస్తుంటే జగన్ మోహన్‌రెడ్డి ఓర్వలేక అక్రమ అరెస్టులు చేయిస్తున్నాడని ఆయన ఆరోపించారు. చంద్రబాబునాయుడు వెంటనే విడుదల కావాలని కోరుతు తాము రిలే నిరాహారదీక్షలు చేస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య,జిల్లా తెలుగురైతు అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎంవి శేషయ్య, జిల్లా బిసినాయకులు బత్తల హరికృష్ణ,వింజం రామానాయుడు, టౌన్ అధ్యక్షులు తాళ్ల నరసింహస్వామి,బండ్ల కొండయ్య, వల్లూరు శ్రీనివాసులు,కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, తెలుగు యువతనాయకులు వింజం మహేష్‌నాయుడు,దుగ్గిశెట్టిహరినాద్, సొల్లేటి ప్రభాకర్,పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల నిరాహారదీక్షకు సంఘీభావం తెలిపిన జనసేన, న్యాయవాదులు




**కావలి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త** టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి టిడిపి కార్యాలయంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు ఆదివారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నాయి. తొలుత కావలి పట్టణ ఎబియం కాంపౌండ్‌లో వున్న చర్చిలో చంద్రబాబునాయుడు త్వరగా విడుదల కావాలని, ఆయన ఆయురారోగ్యాలతో వుండాలని టిడిపి నేతలుప్రత్యేక ప్రార్దనలు నిర్వ హించారు. అనంతరం మాలేపాటి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో దగదర్తి మండల, పట్టణ పార్టీ శ్రేణులు దీక్షలో కూర్చుకున్నారు. మిత్రపక్షమైన జనసేన పార్టీ నాయకులు అళహరి సుధాకర్, సమ్ముగ వెంకట సుబ్బయ్య తదితర నేతలు దీక్షా శిబిరానికి వచ్చి మాలేపాటి, టిడిపి నేతలకు పూలమాలలు వేసి సంఘీభావం తెలిపి మాట్లాడారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ, జనసేన కలిసి పోరాటం చేసేందుకు సిద్దంగా వున్నామని తెలిపారు. జనసేన నాయకులు ఎటువంటి సహాయ సహకారాలు అందించడానికి సిద్దంగా వున్నామని తెలిపారు. అలాగే టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో న్యాయవాదులు దీక్షా శిబిరానికి తరలివచ్చి సంఘీభావం తెలిపారు. ప్రజాసంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు కూడా టిడిపి నేతలకు సంఘీభావంతెలిపారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర, మొగిలి కల్లయ్య, ఏగూరి చంద్రశేఖర్, బొట్లగుంట శ్రీహరినాయుడు, గుత్తికొండ కిషోర్‌బాబు, తటవర్తి వాసు, మంచాల ప్రసాద్, ఉప్పాల వెంకట్రావు, ఉప్పాల శ్రీనివాసులు, దగదర్తి మండల టిడిపి నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బిజెపి ప్రభుత్వానికి రాజకీయ మూల్యం తప్పదు




**కావలి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బిజెపి ప్రభుత్వానికి రాజకీయ మూల్యం తప్పదని ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ నేతలు హెచ్చరికలు చేశారు. మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 18వ నుండి 22వ తేది వరకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ కావలి తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలేనిరాహారదీక్షలు ఆదివారం నాటికి 6వ రోజుకు చేరుకున్నాయి. ఎంఇఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు మాదిగ, చంద్రశేఖర్ మాదిగల ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ నేతలు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగలకు, ఉపకులాలకు భవిష్యత్ వుంటుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి నేటికి 9 సంవత్సరాలైనా మాట నిలబెట్టుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ ప్రభుత్వం వర్గీకరణ చేస్తామని హామీలను గుర్తు చేస్తూ కేంద్రంలో వున్న బిజెపి ప్రభుత్వంపై వచ్చే పార్లమెంటు సమావేశాల్లోనే తమ పార్టీ సభ్యులతో వత్తిడి తెచ్చి సామాజిక న్యాయమైన వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ రోజు చేపట్టిన దీక్షలో ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ నాయకులు అక్కిలిగుంట ఏసురత్నం మాదిగ, మంద రసూల్ మాదిగ, కత్తి శివయ్య మాదిగ, మంద మహేష్ మాదిగ, రాజువారిచింతలపాళెం ఎమ్మార్పీఎస్ నాయకులు బి.నవీన్, బి.ప్రవీణ్,జె.సల్మాన్‌రాజు,పి.మాల్యాద్రి మాదిగ, పి.అచ్చయ్యమాదిగ, పి.మస్తానయ్య మాదిగ, పి.హజరత్ మాదిగ, బి.రమణయ్య మాదిగ, బి.చినమాలకొండయ్య మాదిగలు కూర్చున్నారు.

## సోమిరెడ్డి హయంలో సర్వేపల్లి అవనతిమయం




వెంకటాచలం సెప్టెంబర్ 17 ప్రభాతవార్తటిడిపి ప్రభుత్వ హయంలో సర్వేపల్లి నియోజకవర్గాని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అవనీతిమయంగా తయారు చేశారని జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు మందల వెంకటశేషయ్య ఆరోపించారు.ఆదివారం వెంకటాచలంలోని వైసిపి కార్యలయం విలేకర్లు సమావేశము ఏర్పాటు చేసి మాట్లడారు మంత్రి కాకాణి ఆధ్వర్యంలో సర్వేపల్లి నియోజకవర్గం ఎన్నడులేని విదంగా అభివృద్ధి సంక్షేమా కార్యక్రములు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.అభివృద్ధిని చూసి ఓర్వలేక సోమిరెడ్డి మతిభ్రమించి రోజుకు ఒక్క ఆరోపణ చేస్తున్నారు.సోమిరెడ్డి అదికారాన్ని అడ్డుంపెట్టుకోని ఏ స్దాయిలో అవనీతికి పాల్పడ్డారో అందరికి తెలుచు అన్నారు.నీరు చెట్టు,నీటి పారుదల కాలువకు సంబదించిన పనులు చేయకుండానే బిల్లులు దోచుకున్నారన్నారు.రైతు రథం మిల్లర్ల దగ్గర ముడుపులు ఫీల్డ్ అపరేటర్ పోస్టులు అంగన్‌వాడి పోస్టులు అమ్ముకోవటం తెలియదని ప్రశ్నంచారు.కండలేరు ఎదమ కాలువకు అసెంబ్లెడ్ మోటర్ బిగించి రైతు దోహి సోమిరెడ్డి కాదన్నారు.ఇడిమేపల్లి రామదాసుకండ్రి,జంగాలపల్లి గ్రామంలో సోంత నిదులతో పనులు చేయించి సాగునీరు అందించిన ఘనత కాకాణి దక్కింది అన్నారు.మంత్రి కాకాణి నక్కల కాలువ పనులు ప్రారంభించడంతో సోమిరెడ్డికి వనుకు పుట్టుతుంది అన్నారు.ఈకార్యక్రములో మండల కన్వీనర్ మోహన్‌నాయడు,భాస్కర్‌నాయడు నరసయ్య వెంకటరమణయ్య, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు



**కావలి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త** భగవాన్ శ్రీ విశ్వకర్మ జయంతి సందర్భంగా కావలి పట్టణంలోని వాయునందన ప్రెస్ వీధిలో వున్న విశ్వ బ్రాహ్మణ భవనంలో ఆదివారం వేడకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పత్యేక యజ్ఞ యాగాలు అత్యంత భక్తి శ్రద్దలతో జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఖజానా వెంకట శేషయ్య పాల్గొన్నారు. ఆయనను దుశ్సాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగవాన్ శ్రీ విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం సంతోషంగా వుందన్నారు. శ్రీ విశ్వకర్మ భగవానుడు చరచరాసులకు మూలం అని విశ్వానికి సృష్టికర్త అని తెలిపారు. వారి వంశీకులమైన విశ్వబ్రాహ్మణులమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ భగవానుని జయంతి రోజు పండుగా జరుపుకోవాలని దేశమంతట, రాష్ట్రం అంతటా ప్రభుత్వ పరంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం సంతోషదగ్గ విషయమన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. విశ్వ బ్రాహ్మణ చేతివృత్తి దారులందరి సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోడీ విశ్వకర్మ యోజన పథకాన్ని రూపొందించి వేల కోట్ల రూపాయలు చేతివృత్తి దారులకు అందించడం చాలా గొప్ప విషయమన్నారు. విశ్వ బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని బలోపేతం చేయడానికి ప్రతి గ్రామంలో వుండే వారికి విశ్వకర్మ యోజన పథకాన్ని తెలియజేసి ప్రతి ఒక్కరు ఆర్థికంగా ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సేవా సంఘం యువజన విభాగ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణం, మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘం గౌరవాధ్యక్షులు పడుగుపాటి సుబ్బనాచార్యులు, అధ్యక్షులు సి. సుధాకరాచారి, ప్రధాన కార్యదర్శి నరేంద్రాచారి, యువజన విభాగ అధ్యక్షులు నాగార్జునాచారి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా పూలంగి సేవ



**కోవూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీపర్కు సెంటర్‌లో వెలసి ఉన్న వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు, శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో రుద్రాభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించు కుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా కె. రమేష్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అనంతరం హాజరైన భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్ర మంలో ఆలయ ధర్మకర్తలు దండి సురేష్, కుటుంబ సభ్యులు భక్తులు ఉన్నారు.

## 7 దశాబ్దాల పాఠశాల తొలగింపు



**కోవూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** కోవూరులోని పంచాయతీ కార్యాలయ సమీపంలో 70 సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను మరమ్మతులు కారణంగా ఎట్టకేలకు ఆదివారం మండల పరిషత్ అధికారుల పర్యవేక్షణలో జేసీబీ ద్వారా తొలగించే కార్యక్రమం చేపట్టారు. అప్పట్లో నాణ్యతగా ఈ నిర్మాణాలు కట్టడంతో వాటిని పగలగొట్టేందుకు జేసీబీ సైతం నానా తంటాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కూల్చివేస్తున్న ఈ భవనాన్ని గతంలో ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు తిలకించి ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**నెల్లూరు సెప్టెంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యాకసిరి ఫణిరాజు ఆధ్వర్యంలో స్థానిక కొండాయపాళెంగేటు సెంటర్‌లో విశ్వకర్మ జయంతి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభించడం హర్షించదగ్గవియమన్నారు. ఈ పథకంతో 18 చేతి వృత్తులదారులకు సంబంధించి రూ.13వేల కోట్లను విడుదల చేయడం జరిగిందన్నారు. దానిని దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ చిత్రపటానికి వారు పాలాభిషేకం చేశారు.

### ఘనంగా మోదీ 73వ జన్మదిన వేడుకలు

దేశప్రధాని నరేంద్రమోదీ 73వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ తరుణంలోనే స్థానిక నాయకులు, ప్రజలతో భారీ కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కుక్కలగుంటలో అన్నదానం చేవారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లా అధ్యక్షుడు శీపా వంశీదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు యర్రబోలు రాజేష్, బి శ్రీను, గద్దం విజయకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందికట్ల రాజేశ్వరమ్మ, నమామి గంగే కన్వీనర్ మిడతల రమేష్, రవి, మారం కృష్ణ, కామేశ్వరమ్మ, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ప్రసాద్, మారం విజయలక్ష్మి, తేళ్ళపల్లి రాఘవయ్య, చిలక ప్రవీణ్, నారాయణరావు, లీగల్‌సెల్ కన్వీనర్ దాసరి రాజేంద్రప్రసాద్, నరసింహులునాయుడు, కుదుముల గిరికుమార్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్వరలో చంద్రబాబు ప్రజాక్షేత్రంలోకి



**నెల్లూరు సెప్టెంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి కడిగిన ముత్యంలా వస్తాడని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ముస్లిం మైనార్టీ నేతలతో పోస్టు కార్డులతో నిరసన దీక్ష కార్యక్రమాన్ని శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజల్లో విస్తృతంగా చర్చించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ సర్వే చేసినా టీడీపీ కనివినీ ఎరుగనిరీతిలో విజయాన్ని సాధించనుందన్నారు. వైసీపీ ఘోర పరాజయం కానుందన్నారు. జన్ని రమణయ్య, దొడ్డపనేని రాజానాయుడు, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, ఎంఎస్ ఎంఈ స్టేట్ డైరెక్టర్ కరిముల్లా, బి నరసింహగిరి, చేజర్ల మహేష్, అల్లాబక్షు, షంషుద్దీన్, మన్నెం పెంచలనాయుడు, కనపర్తి గంగాధర్, రాష్ట్ర అధికార ప్రతినిధి హయాత్‌బాబా, షేక్ చాన్‌బాష, ఖాదర్‌బాష, సత్తార్, మౌలానాఅజీజ్, అబిదాసుల్తానా, మాజీద్, షహీద్, కరీమా, లైలు, గౌసియా, జాఫర్‌ఖాన్, రఫీ హుస్సేన్, షబ్బీర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ సేవలు ఎనలేనివి



**నెల్లూరు సెప్టెంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** నారాయణ విద్యాసంస్థల అధినేత తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పొంగూరు నారాయణ పార్టీలకు అతీతంగా చేస్తున్న సేవలు ఏనలేనివని యువ రచయిత, కవి, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె మురళీమోహన్‌రాజు కొనియాడారు. ఆదివారం చింతారెడ్డిపాళెంలోని నారాయణ మెడికల్ కళాశాలలోని ఆయన నివాసంలో నారాయణరు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి, పూలగుత్తిని అందచేసి మురళీ మోహన్‌రాజు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టి నారాయణ హాస్పిటల్స్‌ని స్థాపించి దేశంలోనే నారాయణ అంటే ఒక గుర్తింపును తీసుకొచ్చారన్నారు.

## చంద్రబాబునాయుడు విడుదల కావాలని చర్చలో పూజలు



**సీతారామపురం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** టిడిపి జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తు త్వరగా జైలు నుండి విడుదల కావాలని సర్పంచ్ కొడవకంటి బాగ్యకుమారి మాజీ జడ్‌పిటిసి కలివెల జ్యోతి ఆదివారం మండలంలోని పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్దనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రజలలో విశ్వాసం కోల్పోయి రాబోయే ఎన్నికలలో ఓటమి తప్పదనే భయంతో వైసిపి ప్రభుత్వం టిడిపి అదినేత నారాచంద్రబాబునాయుడుపై అక్రమకేసులు బనాయించి పైశాచిక ఆనందాన్ని పొందుతుందని అన్నారు.త్వరలో చంద్రబాబునాయుడు మచ్చలేని నాయకుడుగా జైలు నుండి బయటకు వసారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో కలెవెల బాలస్వామి,నేలటూరు జాషువా, కిరణ్,రాజేష్, బుజ్జి, తదితరనాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి జన్మదిన వేడుకలు



**బుచ్చి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** భారత ప్రధాని నరేంద్రమోడి జన్మదినం సందర్భంగా బుచ్చిరెడ్డి పాలెంలోని పూలతోట గిరిజనకాలనీ, పోలేరమ్మ దేవస్దానంలో మున్సిపాల్టీ అధ్యక్షులు రామిరెడ్డి మోహన్‌బాబు ఆధ్వర్యంలో బిజెపి జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు పూజలు నిర్వహించారు. భారతప్రధాని నరేంద్రమోడి జన్మదినం సందర్భంగా విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టడం చాలా సంతోషదాయకమని అన్నారు. బారతప్రధాని పరిపాలనను ఇతర దేశనాయకులు సైతం కీర్తిస్తున్నారని అన్నారు. ఆయన పరిపాలనలో ఎన్నో అద్భుతాలు చేశారని వారు కొనియాడారు.ఈకార్యక్రమంలో ఓబిసిమోర్చ మండల అధ్యక్షులు బుదవరపు రవీంద్ర, బిజెపి నాయకులు గుత్తికొండ పెంచలస్వామి,ఫణి, యశ్వంత్ గిరిజన మోర్చనాయకులు కత్తి రామచంద్రయ్య, కత్తి శ్రీనివాసులు, సత్తేటి మస్తానయ్య, పోలయ్య, స్దానికులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆదేశిస్తే ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్ధం



**కావలి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నిరసిస్తూ పార్టీ ఆదేశిస్తే ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి సిద్దంగా వున్నానని కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు తెలిపారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో అల్లూరు మండల నాయకులతో కలిసి నాల్గవ రోజు రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలో డాక్టర్ ప్రభాకర్‌నాయుడు పాల్గొని మాలేపాటి సుబ్బా నా యుడుకి పూలమాల వేసి తన మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. నారా చంద్రబా బు నాయుడు అరెస్ట్ దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ విధమైన అక్రమ అరెస్ట్ ప్రపంచంలో ఎవరికి జరిగి వుండ దన్నారు. మన రాష్ట్రంలోనే కాకుండా యావత్ దేశం, ప్రపంచం మొత్తం కూడా ఈ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. ఈ అరెస్ట్‌కు టిడిపి నాయకులు కానీ, కార్యకర్తలు కానీ ధైర్యాన్ని కోల్పోవద్దని తెలిపారు. మనమందరం కొన ఊపిరి ఉన్నంత వరకు సమిష్టిగా శక్తివంచన లేకుండా నిరసన కార్యక్రమాలు చేపట్టా లన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 16 నెలలు జైలులో వున్నాడని ఆయన లాగా అటువంటి మచ్చ తెలుగుదేశం పార్టీ నాయకుల మీద వేయాలనే ఉద్దేశంతో చంద్రబాబునాయుడుని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన బాధ్యులు కూడా మా సంస్థ ద్వారా ఎవరికి కూడా ఎటువంటి ముడుపులు ఇవ్వలేదని చెప్పారన్నారు. చంద్రబాబునాయుడు లక్షల ఉద్యోగాలు సంస్ద ద్వారా కల్పించడం జరిగిందని వారందరూ కూడా ఇతర దేశాలలో స్థిరపడ్డారని తెలియజేయడం జరిగిందన్నారు. పెద్దపెద్ద నగరాలలో నారా చంద్రబాబునాయుడు ద్వారా లబ్దిపొందిన ఎంతో మంది ఉద్యోగులు ఈ అరెస్ట్‌ను ఖండించడమే కాకుండా నిరసలు కూడా తెలియజేస్తున్నారన్నారు.

## వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డిని సత్కరించిన మండలి కృష్ణారావు



**కావలి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో రెండోసారి కావలి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎంపికైన కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డిని, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని పట్టణ 3వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ మండలి కృష్ణారావు వారికి పూలబొకెలు అందజేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నాయబ్ రసూల్, 3వ వార్డు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం




**చేజర్ల, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** రక్తదానం అందరూ విధిగా చేయడం వలన ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన దాతగా నిలుస్తారని ఆల్‌ఇండియా ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గురునాథం పెంచలపుల్లయ్య తెలిపారు. ఈసందర్భంగా చేజర్లలోని యుటిఎఫ్ భవనం లో ఆదివారం పెంచపుల్లయ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. యువకులు పాల్గొని రక్తదానం చేశారు. సుమారు 50యూనిట్లు రక్తాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు వారికి అందజేశారు. చేజర్ల ఎంపిపి తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటకృష్ణయ్య, సుధాకర్ , వెంగబాబు, రామ్‌చరణ్ పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కావాలని ఎంఎస్‌పేటకు పాదయాత్ర



**బుచ్చి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు విడుదల కావాలని బుచ్చిరెడ్డిపాళెం మైనార్టీనాయకులు ఖాజానగర్ నుండి ఎఎస్‌పేట దర్గాకు ఆదివారం పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్రను మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య ప్రారంభించారు. సందాని, కాలేషా, అక్తర్, మైనార్టీనాయకులు పాదయాత్రలో పాల్గొన్నారు. సందర్బంగా వారు మాట్లాడుతు చంద్ర బాబు నాయుడ్ని కావాలని కేసులో ఇరికించి జైలుకు పంపారని, ఆయన కడిగిన ముత్యంలాగా జైలు నుండి విడుదల కావాలని కోరుకుంటు పాదయాత్ర చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్‌నాయకులు మహేష్ టౌన్ అద్యక్షులు తాళ్ల నరసింహస్వామి, మీరావలి పాల్గొన్నారు.

## కలిసికట్టుగా పనిచేసి 2024లో వైసిపిని మళ్లీ అధికారంలోకి తీసుకొద్దాం



**బిట్రగుంట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త** బోగోలు మండలంలో ప్రతి పార్టీ కార్యకర్త, నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేసి 2024లో వైసిపిని మళ్లీ అధికారంలోకి తీసుకొద్దామని మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు చెప్పారు. మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తనపై ఎంతో బాధ్యతతో రెండోసారి మండల కన్వీనర్‌గా ఎంపిక చేసినందుకు ఆయనకు, జిల్లా పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 2024 ఎన్నికలలో కావలి నియోజకవర్గం నుంచి శాసనసభ్యుడుగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత వుందని గుర్తు చేశారు. వైసిపి పాలనలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి మండలంలో విశేష స్పందన వచ్చిందని ఇదే స్ఫూర్తితో భవిష్యత్ కార్యాచరణ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. టిడిపి నేతలతో పాటు కొంతమంది నాయకులు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై చేస్తున్న విమర్శల్ని ప్రజల్లోకి వెళ్లి తిప్పికొట్టాల్సిన అవసరం వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కె.మాధవరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు నాయబ్‌రసూల్, సీనియర్ నేతలు టి.పెంచలయ్య, పఠ్రి అంకులయ్య, పాశం రవీంద్రబాబు, టి.రమణయ్యనాయుడు, మేకల శ్రీనివాసులు, ఎ.కె.సుందర్‌రాజ్, మల్లి మోహన్, సాదనాల మాధవ, మందా కౌసల్య, తదితరులు రఘును శాలువలతో సత్కరించారు.

## మట్టి వినాయకుడ్ని పూజించండి



**బుచ్చి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** వినాయకచవితి పురస్కరించుకొని ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూ జించాలని నగర మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ కోరారు. ఈ సందర్బంగా నాయకుల కు, ప్రజలకు ఆమె ప్రత్యేకంగా వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. మట్టి వినాయకులను పూజించాలని తద్వారా పర్యావ రణాన్ని కాపాడాలని ఆమె కోరారు. ప్రజలందరు నిమజ్జనం సమయంలో కూడా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ వినాయక చవితినుండి ప్రజలందరికి ఇంకా మంచి జరగాలని ఆమె కోరారు.

## యుఎస్ఎలో నిరసన తెలియజేసిన మన్నవ అద్వత్ చౌదరి




**కావలి రూరల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా యుఎస్ఎ మిస్సోరి రాష్ట్రంలోని సెయిన్‌క్లూయిస్ సిటీలో ఆదివారం జరిగిన నిరసన ప్రదర్శనలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, సీనియర్ టిడిపి నాయకులు మన్నవ రవిచంద్రమనుమడు మన్నవ అద్వత్‌చౌదరి అతి చిన్న వయసులో పాల్గొని టిడిపి జెండాను చేత బట్టాడు. చంద్రబాబునాయు డు అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తూ ఆయన అరెస్ట్‌తో చంద్రబాబు పోరా టా న్ని ఎవరూ ఆపలేరని ప్లకార్డును అంద రికి చూపిస్తూ నినాదాలు చేస్తూ అక్కడ యుఎస్ఎ ప్రజల్లో, ఇక్కడ భారత ప్రజల్లో ఆకర్షణగా నిలిచి ప్రత్యేకతను చాటుకున్నారు.

## రామమోహన్‌కు ఆర్థిక సహాయం చేసిన బెస్ట్ వాకర్స్



**కావలి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త** కావలి పట్టణం వైకుంఠపురంకు చెందిన 60 సంవత్సరాల వయసు కల్గిన రామమోహన్ వెరికోసిస్ వ్యాధితో బాధపడుతూ వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బెస్ట్ వాకర్స్ బాధ్యులు అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆదివారం 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. రామమోహన్ బెస్ట్ వాకర్స్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ వాకర్స్ అధ్యక్షులు టి.వి.శేషయ్య, భాస్కర్‌నాయుడు, గోపాల్, రమేష్, కుమార్, మంద వెంకటేశ్వర్లు, వెంకయ్యలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల అభివృద్ధి సాధ్యం




**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు17, ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు జరగబోవు ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ నేడు కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎంఎస్పీ జిల్లా కన్వీన్ పందిటి అంబేద్కర్ మాదిగ ఎంఎస్పీ మహిళా ఇన్‌ఛార్జి గేరా జానకి మాల ఆధ్వర్యంలో తొమ్మిదో రోజు దీక్షలు కొనసాగాయి. ఈ దీక్షలో ఎంఎస్పీ జిల్లా ఇన్‌ఛార్జి సూరిపాక వాసుదేవరావు మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని వర్గీకరణ జరిగితేనే మాదిగల అభివృద్ధి సాధ్యం అవుతుందని అందుకు ప్రతి మాదిగ బిడ్డ రేపటి నుండి జరగబోయే అత్యవసర సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టే విధంగా మన పోరాటాన్ని ముమ్మరం చేయాలని జిల్లాలోని అన్ని నియోజకవర్గ మండల కేంద్రాలలో దీక్షలు జరగాలని ఆయన తెలిపారు. పాలకులు మాదిగలను గత మెడలు వంచైన మన వర్గీకరణ సాధించుకోవాలని అందుకు ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్త సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కోకన్వీనర్ కొళ్లగట్ల రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ, ఎంఎస్పీ నాయకులు ఏసుపోగు జయరాజు మాదిగ, తిరుపతి పెంచలయ్య మాదిగ, ఎంఎంఎస్ నాయకురాలు పి.కుమారి మాదిగ, కొళ్లగట్ల మణి, రొకరొకల మురళి మాదిగ, అజయ్, జి.మమత లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు వేడుకులకు దూరంగా ఉంటా



**కావలి రూరల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త** టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడు ఇటీవల స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమ అరెస్ట్ అయి రిమాండ్‌లో వుండటంతో మన రాష్ట్రంలో ప్రత్యేకమైనటువంటి పరిస్థితి వున్నందున వారికి సంఘీభావంగా నా పుట్టిన రోజు వేడుకలకు దూరంగా వుంటానని పసుపులేటి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ తెలిపారు. ఈ నెల 18వ తేది సోమవారం నా జన్మదినం సందర్బంగా నా అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో వుండాలని త్వరగా బయటకు రావాలని కోరుకుంటూ ప్రతి గుడిలో, చర్చిలో, మసీదుల్లో ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు నిర్వహించాలని కోరారు. ఈ కష్టకాలంలో చంద్ర బాబునాయుడు కు టుంబానికి ఆ భగవంతుడు ధైర్యం కల్పించాలని తెలిపారు. ఆ కుటుంబానికి సంఘీభావం తెలియజేద్దామని పసుపులేటి సుధాకర్ తెలిపారు.

## గౌడ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడుని కలిసిన యంయస్ గౌడ్



**కావలి రూరల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా గౌడ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా కుడు ముల నాగేశ్వరరావు గౌడ్‌ను ఏకగ్రీవంగా నెల్లూరులో ఎన్నుకున్న సందర్బంగా ఆదివారం జిల్లా గౌడ సంఘం కమిటీ సభ్యులు, కావలి రూరల్ మండల గౌడ సంఘం నాయకులు యం.యస్.గౌడ్ కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం యం.యస్.గౌడ్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో 100 అంకణాల స్థలంలో కోటి రూపాయలతో గౌడ భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చిన నూతన అధ్యక్షులు కుడుముల నాగేశ్వరరావు గౌడ్‌కు కావలి గౌడ సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు



**కావలి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త** భగవాన్ శ్రీ విశ్వకర్మ జయంతి సందర్బంగా కావలి పట్టణంలోని వాయునందన ప్రెస్ వీధిలో వున్న విశ్వ బ్రాహ్మణ భవనంలో ఆదివారం వేడకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పత్యేక యజ్ఞ యాగాలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఖజానా వెంకట శేషయ్య పాల్గొన్నారు. ఆయనను దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగవాన్ శ్రీ విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం సంతోషంగా వుందన్నారు. శ్రీ విశ్వకర్మ భగవానుడు చరచరాసులకు మూలం అని విశ్వానికి సృష్టికర్త అని తెలిపారు. వారి వంశీకులమైన విశ్వబ్రాహ్మణులమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ భగవానుని జయంతి రోజు పండుగా జరుపుకోవాలని దేశమంతట, రాష్ట్రం అంతటా ప్రభుత్వ పరంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం సంతోషదగ్గ విషయమన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. విశ్వ బ్రాహ్మణ చేతివృత్తిదారులందరి సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోడీ విశ్వకర్మ యోజన పథకాన్ని రూపొందించి వేల కోట్ల రూపాయలు చేతివృత్తి దారులకు అందించడం చాలా గొప్ప విషయమన్నారు. విశ్వ బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని బలోపేతం చేయడానికి ప్రతి గ్రామంలో వుండే వారికి విశ్వకర్మ యోజన పథకాన్ని తెలియజేసి ప్రతి ఒక్కరు ఆర్ధికంగా ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సేవా సంఘం యువజన విభాగ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణం, మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘం గౌరవాధ్యక్షులు పడుగుపాటి సుబ్బనాచార్యులు, అధ్యక్షులు సి.సుధాకరాచారి, ప్రధాన కార్యదర్శి నరేంద్రాచారి, యువజన విభాగ అధ్యక్షులు నాగార్జునాచారి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జలదంకిలో ఘనంగా విశ్వకర్మ జయంతి




**జలదంకి, సెప్టంబర్17, ప్రభాతవార్త:** సకల చరాచర సృష్టికి మూలకారకుడైన ఆదిపురుషుడు విశ్వకర్మ జయంతిని మండలకేంద్రమైన జలదంకిలో ఆదివారం ఘనంగ జరుపుకున్నారు. విశ్వబ్రాహ్మణ మండల కన్వీనర్ బోగోలు రత్నాచారి నివాసంలో ఈవేడుకలను నిర్వహించారు. స్తానిక బ్రహ్మంగారి ఆయల పూజారి హరి సాంప్రదాయబద్ధంగ గోత్రనామాలతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. దీర్ఘప్రసాదాల వినియోగంజరిగింది. భగవాన్ విశ్వకర్మభగవాన్‌కేజై అంటు నినాదాలు చేశారు. ఈసందర్బంగ రత్నాచారి మాట్లాడుతు ఆదిపురుషుడి జయంతిని జరుపు కోవడం తమ అదృష్టమని అన్నారు. ప్రతివక్కరు ఆయననామ స్మరణచేస్తే పుణ్యఫలాలు దక్కుతాయని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్రమోది చేతివృత్తులవారి చేతివృత్తులవారి సంక్షేమంకోసం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పదకాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఈసందర్బంగ పిలు పునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆసంఘ మండల కోఆర్డినేటర్ కె రాము తదితర విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కావాలని చర్చలో దినేష్‌రెడ్డి ప్రార్ధనలు



**బుచ్చి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జైలు నుండి విడుదల కావాలని బుచ్చిరెడ్డిపాళెం కి చెందిన నియోజకవర్గ కిష్టియన్ సెల్ అధ్యక్షులు ఉసురుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ప్రార్ధనలు చేశారు. అనంతరం దినేష్‌రెడ్డి మాట్లాడుతు భగవంతుడి ఆశీస్సులతోపాటు ప్రజల అండదండలు కూడా చంద్రబాబునాయుడుకి ఉన్నా యని ఆయన తెలిపారు. ఇతర దేశాలలో కూడా ఆయన గొప్పతనాన్ని గుర్తించి ఆందోళనలు చేస్తున్నారంటే ఆయనెంత గొప్ప నాయకుడో అర్ధమౌతుందని అన్నారు. ఆయన త్వరలోనే విడుదల కావాలని దేవాలయాలలో, మసీదులలో, చర్చిలలో ప్రార్ధనలు చేస్తున్నట్లు చెప్పారు. అధికార ప్రతినిధి చెము కుల కృష్ణ చైతన్య, జిల్లా తెలుగురైతు అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎంవి శేష య్య, జిల్లా బిసినాయకులు బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు, టౌన్ అధ్యక్షులు తాళ్ల నరసిం హస్వామి, బండ్ల కొండయ్య, వల్లూరు శ్రీనివాసులు, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, తెలుగుయువతనాయకులు వింజం మహేష్‌నాయుడు, దుగ్గిశెట్టిహరినాద్, సొల్లేటి ప్రభాకర్, పలువురు టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలు పంపిణిచేసిన జనసేన నేతలు



**బుచ్చి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలో వినాయకచవితి పురస్కరించుకొని జనసేన మండల పార్టీ అధ్యక్షులు మాదవ్ ఆద్వర్యంలో గిరిజాహాల్ సెంటర్, రాఘవరెడ్డి కాలనీ తదితర ప్రాంతాలలో మట్టి వినాయకుడ్ని పంపీణి చేశారు. ఈ సందర్బంగా మాదవ్ మాట్లా డుతు ప్రజలందరు మట్టి వినాయకుడ్నిపూజించి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ఈకార్యక్రమంలో జనసేన ఉపాధ్యాక్షులు తమ్మల ప్రసాద్, సురేష్, మణి, సుధీర్, ప్రసాద్, సాయికృష్ణా, జనత్, నాయబ్, తదితరులు పాల్గొన్నారు. ప్రజలుపెద్దఎత్తున వినాయకుడి విగ్రహాలు కూడా ఎత్తుకొని వెళ్లారు.

## నేడు స్పందన కార్యక్రమం రద్దు

**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త** సోమవారం వినాయక చవితి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు కనుక 18వ తేదీ సోమవారం నెల్లూరు కలెక్టరేట్‌లో జగనన్నకు చెబుదాం('స్పందన) కార్యక్రమం జరగదని జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 వేతదీ వచ్చే సోమవారం కలెక్టరేట్‌లో యధావిధిగా జరుగుతుందని, 20వ తేదీ బుధవారం ఇందుకూరుపేటలో, 22వ తేదీ శుక్రవారం చేజెర్ల మండల కేంద్రంలో జరుగుతుందని డీఆర్వో తెలిపారు.

## దైవిక వాస్తు శిల్పి విశ్వకర్మ




**కోవూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మను స్వయంభుగా ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడతాడని, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న విశ్వకర్మ పుట్టినరోజు సందర్భంగా ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరులో ఆదివారం విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్వకర్మ కృష్ణుడు పరిపాలించిన పవిత్రమైన ద్వారక నగరాన్ని పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజ భవాన్ని నిర్మించడంతో పాటు దేవతలకు అనేక అదుర్భతమైన ఆయుధాలు తయారు చేశారన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవాన్ని యజ్ఞ మహోత్సవ కార్యక్రమం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సాధికారి సమితి కన్వీనర్ శివప్రసాద్ ఆచారి, కోవూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు శ్యామ్ ఆచారి, తదితరులు ఉన్నారు.

## ఇకనైనా మారండి



**కోవూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** గతంలో వివిధ కారణాల మూలంగా అనుమానితులుగా, కేడీలుగా రికార్డుకెక్కిన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని మంచి ప్రవర్తనతో ముందుకు సాగాలని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ అన్నారు. కోవూరులోని పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం రౌడీ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సమాజంలో ఇటువంటి ముద్ర పడిన వారు సమాజంలో అందరితో కలిసిపోయేలా తమ తీరు మార్చుకుని మంచి మార్గంలో ముందుకు సాగాలన్నారు. ఈసందర్భంగా వారికి పలు సూచనలు చేశారు.

## ఘనంగా మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**కోవూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కోవూరులో భారతీయ జనతా పార్టీ మండలపార్టీ అధ్యక్షుడు రఘురామయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు మిడతల రమేష్ మాట్లాడుతూ నరేంద్రమోడీ జన్మదినోత్సవ సందర్భంగా విశ్వకర్మ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా దేశంలోని 18 వృత్తి కళాకారులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ పథకం విశ్వ వ్యాప్తంగా ప్రజాధరణ పొందుతుందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు రఘురామయ్య మాట్లాడుతూ ప్రధానిగా మోడీ 2014 నుంచి బాధ్యతలు చేపట్టిన తరువాత దేశం సురక్షితంగా సుభిక్షంగా మారిందన్నారు. పొరుగు దేశాలకు సైతం భారత్‌పై గౌరవం పెంపొందించేలా మోడీ కృషి ఎంతో ఉందన్నారు. మండల బీజేపీ ఉపాధ్యక్షుడు పెంచల్‌రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుబ్బారావు, నేతలు వెంకటేశ్వర్లు, నాగేంద్ర, బాలకృష్ణ, మల్లికార్జున, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, సుబ్బారావు, శివకుమార్, మధుసూదన్‌రావు, తదితరులు ఉన్నారు.

## 48 వేల గ్లాస్ పెబ్బల్స్‌తో ఘననాధుడు




**కోవూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని మిక్స్‌డ్ కాలనీలో ఆ ప్రాంతానికి ఠాగూర్ టీమ్ మిత్ర బృందం గత 9 సంవత్సరాలుగా వెరైటీగా బొమ్మలు తయారు చేస్తూ మండలంలో మంచి పేరు సంపాదించుకున్నారు. తాజాగా ఇదే మిత్ర బృందం 48 వేల గ్లాస్ పెబ్బల్స్‌తో ఘననాధుడును తయారు చేసి ప్రజల మెప్పులు పొందారు. ఈ సందర్భంగా ఈ కాలనీకి చెందిన ఠాగూర్ టీమ్‌ను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

## ముఖ్యమంత్రి పైశాచిక ఆనందం కోసం రాష్ట్ర సర్వనాశనం




**కోవూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న సైకో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన పైశాచిక ఆనందం కోసం రాష్ట్రాన్ని పూర్తిగా బలి చేస్తున్నారని పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ధ్వజమెత్తారు. కోవూరులోని ఆర్అండ్‌బీ బంగ్లా సపమీపంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా రాష్ట్రంలో దాదాపుగా 2 లక్షల మంది శిక్షణ పొంది, లక్ష మందికి పైగా ఉద్యోగాలు పొందారన్నారు. మిగిలిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించింది, రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడు పోరాడితే రాష్ట్ర వినాశనం కోసం ఈ సైకో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దేవుని ఆశీస్సులు, ప్రజల చల్లని చూపులు ఘననాధుని కోరిక మేరకు చంద్రబాబు నాయుడు జైలు నుంచి త్వరలో తిరిగి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, మాజీ జొన్నవాడ దేవస్థాన చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, వై. నాగరాజు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ పెంచలయ్య, మాజీ ఎంపీపీ వెంకటరమణమ్మ, మాజీ ఉప సర్పంచ్ అశోక్‌కుమార్, నేతలు బాలరవి, నాటకరాణి వెంకట్, హరిబాబు, మురళి, వీరేంద్ర, విజయ్‌బాబు, వనమ్మ, సుబ్బానాయుడు, నాగేశ్వరరావు, మల్లికార్జున్‌రెడ్డి, రమేష్‌యాదవ్, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## చంద్రబాబుపై కక్షతోనే అరెస్టు



**నెల్లూరు సెప్టెంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై కక్ష పూరితంగానే ఆయనను జగన్ అరెస్టు చేయించాడని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆరోపించారు. ఆదివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ముస్లింలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో నారాయణ పాల్గొన్నారు. ముస్లిం మైనార్టీలకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ నారాయణ మాట్లాడుతూ అన్యాయంగా చంద్రబాబుని జైలుకు పంపినా న్యాయమే గెలుస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలందరూ బాబుకు అండగా నిలుస్తున్నారని, త్వరలోనే చంద్రబాబు బయటకు వస్తారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు కరిముల్లా, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజా, నగర అధ్యక్షుడు మామిడాల మధు, ముప్పాళ్ళ విజేతరెడ్డి, తాళ్లపాక అనూరాధ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు లక్ష్మీభవానికి సన్మానం



**సంగం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** సంగం మండలంలోని తిరమనకొండపైన వెలసియున్న శ్రీరాజరాజేశ్వరీదేవి, కాశీవిశ్వేశ్వరస్వామి వారి సన్నిధిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అనేకసార్లు అవార్డులు అందుకున్న లక్ష్మీభవానిని పీఠాదిపతులు రాజరాజేశ్వరానందస్వామి ఘనంగా సన్మానించారు. ఈ సంద్భంగా స్వామీ మాట్లాడుతు లక్ష్మీభవానీ స్వస్థలం ఒంగోలు అని చెప్పారు. నాగార్జున యూనివర్సిటీలో ఎంఎస్సి బాటనీ, పద్మావతి యూనివర్సిటీలో బీ ఇడి , పెరియార్ యూనివర్సిటీలో ఎంపిల్ పూర్తి చేశారని చెప్పారు. బంగోలు జిల్లాలో ఉపాధ్యాయురాలు పనిచేసి పలువురు చేత ప్రశంసలు అందుకున్నారు. కొడవలూరు మండలంలోని రామనాధపురం హరిజనవాడ పాఠశాలలో పనిచేశారు. మండల, జిల్లా రిసోర్స్ పర్సన్‌గా పనిచేశారు. ఎస్‌సిఈఆర్టి పాఠ్యపుస్తకాలు, పునాది వర్క్‌బుక్స్, బోధనా అభ్యసన, పుస్తకాల రూపకల్పనలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎన్నో డిగ్రీలు పొంది, ఎన్నో అవార్డులు అందుకున్న లక్ష్మీ భవానికి శ్రీరాజరా జేశ్వరీదేవి, కాశీవిశ్వేశ్వరస్వామి ఆశీస్సులు తప్పకు ఉండాలని స్వామిజి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పద్మావతి, పలువురు పాల్గొన్నారు.

## కావలిలో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా టిడిపి కాగడాల ర్యాలీ



**కావలి రూరల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కావలి ట్రంకురోడ్డులో కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కావలి నియోజవర్గంలోని టిడిపి శ్రేణులు, జనసేన పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కావలి ట్రంకురోడ్డులో వున్న ఎన్టీఆర్ విగ్రహం మీదుగా చత్రపతి శివాజీ వరకు తిరిగి కావలి టిడిపి కార్యాలయానికి ర్యాలీ చేరుకుంది. ఈ ర్యాలలో అక్రమంగా అరెస్ట్ చేసిన బాబును వెంటనే విడుదల చేయాలని, సైకో సియం డౌన్‌డౌన్, చేతకాని సియం దిగిపోవాలి, సైకో పోవాలి, సైకిల్ రావాలి, తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి, మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. చంద్రబాబు అరెస్ట్‌తో ఆవేదన చెంది రోడ్లపైకి నిరసనలు తెలుపుతున్నామన్నారు. ఆయన జైలు నుంచి విడుదలయ్యే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో ప్రతిభచూపిన క్రీడాకారులకు బహుమతులు




**అనుమసముద్రంపేట, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** మండలంలోని గండువారిపల్లి వద్దనున్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినిలు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినిలకు ఏఎస్‌పేటకు చెందిన హెల్ప్ స్వచ్ఛందసంస్థ నిర్వాహకులు వెలగపాటి వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపి బహుమతలు అందజేశారు. స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థనిర్వాహకులు నెహ్రూ యువకేంద్రం సభ్యులు వెలగపాటి వెంకటేశ్వర్లు తన పుట్టినరోజు వేడుకలను కెజిబివి విద్యాలయంలో జరుపుకున్నారు. ఇటీవల రాష్ట్రస్థాయిలో జరిగిన క్రీడాపోటీల్లో విజయం సాధించి జాతీయస్థాయిలో జరగనున్న పోటీలకు ఎంపికైన మధుప్రియ, రజని, పూజిత, సుమలత, క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జాతీయస్థాయిలో ప్రతిభ చూపి విజేతలుగా రావాలని కోరారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థినులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో కస్తూర్బాగాంధీ పాఠశాల ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వైసిపి రాపూరు మండల పార్టీ ఆధ్యక్షునిగా పాపన్న దయాకర్ రెడ్డి



**రాపూరు, సెప్టంబరు17ప్రభాతవార్త** వైఎస్సార్‌సిపి రాపూరు మండల ఆధ్యక్షునిగా పాపకన్ను దయాకర్ రెడ్డిని నియమిస్తూ వెంకటగిరి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త, తిరుపతి జిల్లా పార్టీ ఆధ్యక్షుడు, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆయన దయాకర్ రెడ్డిని మండల పార్టీ ఆధ్యక్షునిగా నియమిస్తూఇందుకు ఆమొదం తెలపవలసిందిగా పార్టీ రాష్ట కార్యలయానికి సమాచారం పం పించారు. మండలంలో సౌమ్యునిగా, వివిదా రహితునిగా, మండలం లోని ప్రతి ఒక్కరిగి ఆప్యాయంగా మామా, బావా అంటూ పిలుస్తూ అందరిలో ఒకరిగా కలసి పోయే నాయకుడిగా పేరువున్న సినియర్ నేత పాపకన్ను దయాకర్ రెడ్డికి మండల పార్టీ భాద్యతలు అప్పగించడం పట్ల మండలంలోని వైసిపి నాయకులు, కార్యర్తలు ఆనందం వ్యక్తం చేస్తు న్నారు. దయాకర్ రెడ్డికి పార్టీ భాద్యతలు అప్పగించడం ద్వారా మండలంలో పార్టీ మరింతగా బలపడుతుందని వారు అంటున్నారు. త్వరలో పార్టీ ఆధ్యక్షునిగాభాద్యతలు చేపట్టబోతున్న పాపకన్ను దయాకర్ రెడ్డికి మండలంలోని పలువురు వైసిపి నేతలు ముందస్తు అభినందనలు తెలిపారు.

## స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంభందించి సాక్షాలివిగో



**కలిగిరి, శప్టెంబర్17, ప్రభాతవార్త;** స్కిల్ డెవలప్‌మెంట్‌కేసులో అక్రమంగా అరెస్ చేసిన వైసిపి నాయకులు మాజీముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడును రాజమండ్రి జైలులో ఉంచడం తెలుగు ప్రజలు చేసుకున్న దురదృష్టమని టిడిపి ఉదయగిరి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు తెలిపారు. ఆదివారం ఉదయగిరి నియోజకవర్గపరిదిలోని కలిగిరిలో నియోజకవర్గ రిలేనిరాహార దీక్షలు జరుగు తున్నాయి. ఈ దీక్షల్లో పాల్గొన్న బొల్లినేని వెంకట రామారావు మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్ట్ దుర్మార్గమన్నారు. స్కిల్ డెవలప్ మెంట్లో జరగని అక్రమాల్ని, అవినీతిని బాబుకు ఆపాదించడం వైసిపి నాయకులకు సరికాదన్నారు. స్కిల్ డెవల్ మెంట్లో యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తేవైసిపి నాయకులు వీటిలో అక్రమాలు జరిగాయంటున్నారని, జరగలేదని తనవద్ద ఆదారాలు ఉన్నాయన్నారు. జరిగినాయని ఎవరైనా వైసిపి నాయకులునిరూపించగలరా? అంటూ సవాల్ విసిరారు. బాబును అక్రమ అరెస్ట్‌చేసినందుకు అనేక రాష్ట్రాలలో ఐటి ఉద్యోగులు ,యువత ముందుకు వచ్చి ధర్నాలు చేస్తున్నారన్నారు. మన రాష్ట్రంలోని యువతీ యువతకూడా బాబుకోసం తిరగబడాలని పిలుపునిచ్చా రు. చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్ మెంట్లో 200013 వేల మందియువతీ, యువకులకు ట్రైనింగ్‌కి ఇవ్వడం జరిగిందన్నారు. స్కిల్ డెవలప్ మెంట్లో ఎక్కడా అవినీతి జరగలేదని మీపాలనలో అదికారులు ఇచ్చిన సర్టిపికేట్లు ఇవిగో అంటూ సాక్షాలు చూపారు. జగన్ ప్రభుత్వం టిడిపి పాలనలో 371కోట్లు అవినీతి జరిగిందంటున్నారని చెబుతున్నారని , అవినీతంటూ జరిగితే రాష్ట్రంలో యువత బాగుకోసం 42శిక్షణా సెంటర్లు ఏర్పాటు చేసి అందులో 75 వేలమందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంతమంచిపనిచేసిన చంద్రబాబు నాయుడును అక్రమాలు జరిగాయంటూ జైల్లోపెట్టి హించిస్తున్నారన్నారు. దేవుడనేవాడుచ ఉంటే ఇంతకింత అనుభవించక తప్పదన్నారు. ఈరోజు రాష్ట్రంలో ఎవ్వరూ కూడా బాబును అరెస్ట్‌చేయడం మంచిదికాదని చెబుతున్నారన్నారు. మాజీ జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్ మాట్లాడుతూ చంద్ర బాబునాయుడును 2021సంవత్స రంలోని స్కిల్ డెవలప్ మెంట్‌కేసును బయటకు తీసిఅక్రమ అరెస్ట్‌చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశంపార్టీకి వచ్చే ఆదరణను చూసి ఓర్చుకోలేని జగన్ ప్రభుత్వం అక్రమంగా లేనిది ఉన్నట్లు చూపి అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. యువత నైపుణ్యాన్నిగుర్తించిన చంద్రబాబు వారందరికీ శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే అవి జరగనేలేదంటూ జగన్ ప్రభుత్వం చెప్పడం సిగ్గు చేటన్నారు. జగన్మోహన్‌రెడ్డికి స్కిల్ డెలప్ మెంటుకన్నా కిల్ డెవలమెంటుమీదే మక్కువ ఎక్కువన్నారు. సీనియం నాయకులు ఒంటేరు జయచంద్రారెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం కార్యకర్తలకు కష్టం తెలియకుండా పార్టీపెట్టిన 9మాసాల్లో అదికారం చేపట్టారని ఇప్పుడు కార్యకర్తలు చంద్రబాబుకోస కష్టపడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాకి ప్రసాద్, బిజ్జం క్రిష్టారెడ్డి బొల్లినేని వెంకట రామారావు, వెంగమనాయుడు, జనసేన నాయకులు 8మండల తిడిపి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన



నెల్లూరు సిటీ, సెప్టెంబరు 17, ప్రభాతవార్త వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సంబం ధించిన ఏర్పాట్లను నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి సూచనలతో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పలువురు కార్పొరేటర్లు, నేతలు పరిశీలించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 41వ డివిజన్‌లో శ్రీ ఇరుకుళల పరమేశ్వరమ్మ దేవస్థానం సమీపంలోని స్వర్ణాల చెరువులో ఏర్పాటు చేస్తున్న గణేష్ నిమజ్జన ఘాట్‌ను ఆదివారం విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఇబ్బంది తలెత్తకుండా అవసరమైన అన్నిచర్యలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, మొయిల్లా సురేష్‌రెడ్డి, కార్పొరేటర్లు మూలే విజయభాస్కర్‌రెడ్డి, ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, కోఆప్షన్ సభ్యులు నూనె మల్లిఖార్జున యాదవ్, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## గునుకుల ఆధ్వర్యంలో నూతన ఓటర్ల నమోదు కార్యక్రమం



**నెల్లూరు, సెప్టెంబరు17 ప్రభాతవార్త-విద్య** జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని స్థానిక ఆర్టీసీబస్టాండ్ సమీపంలోని రోటరీ క్లబ్ లో మై ఫస్ట్ ఓట్ ఫర్ జనసేన కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన వ్యక్తులకు, ఓటు హక్కుల లేని వ్యక్తులకు నూతన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు వైకాపా నాయకులు అనేక సందర్భాల్లో జనసేన పార్టీకి అభిమానులు ఉన్నారే గానీ వారందరూ ఓటర్లు కాదని ఏద్దేవా చేయటం చూస్తుంటామని దీనిని దృష్టిలో ఉంచుకుని పార్టీ అభిమానులు, సానుభూతిపరులు, యుతవ, మెగా అభిమాలనులు ఇలా అందరిలో 18 సంవత్సరాలు నిండిని అందరిని ఓటరుగా నమెదుచేసే కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నామన్నారు. ఇదులో భాగంగానే నెల్లూరు నగరం, నెల్లూరు రూరల్‌లో యువతతో ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. తాము ఇచ్చిన పిలుపు మేరకు ఇంత మంది యువత స్వచ్ఛందగా వచ్చి ఓటర్లుగా నమోదు కావటం సంతోషంగా ఉందన్నారు. విలాసవంతమైన జీవితాన్ని వదులుకుని ప్రజల కష్టాన్ని, రాష్ట్రం దుస్తిదని మార్చేందుకు రాజకీయల్లోకి వచ్చిన తమ అధినేత పవన్‌కళ్యాణ్‌కు యువత అండగా ఉండాలన్నారు. రానున్న సమాజంలో అనూహ్య మార్పులకోసం యువత వారి భవిష్యత్‌ను ఉత్తమంగా తీర్చి దిదుకునేందుకు పవన్‌కు ఓటు వేయ్యాలని కోరారు. అలాగే యువత కేవలం ఓటరులగానే మిగిలిపోకుండా పార్టీలో క్రీయాశీలకులుగా సేవలు అందిచాలన్నారు. నూతనంగా ఓటర్లుగా నమెదు చేసుకున్న యువత వారి నూతన ఓట్లతో అధినేతకు మద్దతు తెలిపే విధంగా మై ఫస్ట్‌ఓట్ ఫర్ జనసేన నినాదంతో సోషల్ మీడియాలో ఉద్యమించాలని తద్వారా మరింత మంది యువత ఓటర్లుగా నమెదు కావాలన్నారు. నగరంలో నిత్యం తమ అధినేత నామ స్మరణ చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నగర ఎమ్మెల్యే నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవుపలికారు. గతంలో అంత హవా ఉంటేనే కొద్ది పాటి తేదాడో గెలుపు సొంతం చేసుకున్నావని ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నీకు డిపాజిట్లు కూడా రావని హెచ్చరించారు. ఆరునెలలు ఆగితే తమరిని పర్సెంటా, అర పర్సెటా అంటూ పూర్తికాని పోలవరంలో ముంచటం ఖాయమన్నారు. రానున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్‌కు ఎంతో కీలకమని అందరూ తమ పార్టీని రానున్న ఎన్నికల్లో ఆదరించాలన్నారు. ఎవరెన్ని మాటలు మాట్లాడినా తమ అధినేత పవన్‌కళ్యాణ్ తీసుకున్న నిర్ణయమే తమకు శిరోధార్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, వీరమహిళలు రేవతి, హైమావతి, హేమచంద్ర యాదవ్, మౌనిష్, కేశవ, బాలు, తరుణ్, వర్షణ్, శ్రీను, సాయి, షారూ, కాసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణీ



**నెల్లూరు, సెప్టెంబరు17 ప్రభాతవార్త-విద్య** ఆదివారం నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్‌పేట శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆలయ గౌరవాధ్యక్షులు ముక్కాల ధ్వారకానాద్, జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం ,చెంచుమహాలక్ష్మీ క్యాటరింగ్‌ల ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నుడా ఛైర్మన్ మాట్లాడుతు ప్రకృతికి ఏమాత్రం హానీ చేయని మట్టి వినాయకులతో వినాయక చవితి చేసుకోవటం ఉత్తమమన్నారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకే తాము వినాయక ప్రతిమల ఉచిత పంపిణీని చేపట్టామన్నారు. ఆర్యవైశ్య సంఘం జిల్లాఅధ్యక్షులు పేర్ల సీతారామారావు, దేవాలయ చైర్మన్ శ్రీరాం సురేష్ ,కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 17, ప్రభాతవార్త** వినాయకచవితి పండుగ సందర్భంగా కందుకూరు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను సాంప్రదాయబద్దంగా భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. గ్రామాల్లో వినాయక విగ్రహాలకు పూజాకార్యక్రమాలు నిర్వహించు సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు.










## అవినీతి ఆరోపణలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



**సైదాపురం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త** మండల వైసీపీ కన్వీనర్ అయిన మన్నారపు రవికుమార్‌పై ఎటువంటి సాక్షాధారాలు లేకుండా అవినీతి ఆరోపణలు చేసిన తుమ్మలతలుపూరు గ్రామానికి చెందిన కొమ్మి శ్రీనివాస్ చౌదరిపై చర్యలు తీసుకోవాలని సైదాపురం ఎస్సై చల్లా వాసుకి సైదాపురం గ్రామ పంచాయతీ వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో గత మూడు నెలల నుంచి జరుగుతున్న అక్రమ మైనింగ్‌కు సంబంధించి మన్నారపు రవికుమార్‌పై అవినీతి ఆరోపణలు చేస్తూ ఆ అక్రమంలో భాగస్వాములుగా చేర్చి వాట్సప్ గ్రూపుల్లో పోస్టు చేసిన శ్రీనివాస్ చౌదరిపై చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.

## దుర్మార్గుడు జగన్‌మోహన్‌రెడ్డి



**కలిగిరి, సెప్టెంబర్17, ప్రభాతవార్త;**దుర్మార్గపు పాలన సాగిస్తూ, తెలుగుదేశంనాయకులను పలు ఇబ్బందులకు గురిచేస్తున్న జగన్మోహన్‌రెడ్డి ఇప్పుడు మాజీ ముక్యమంత్రి చంద్రబాబునాయుడిని అక్రమంగా జైల్లో పెట్టినాడని టిడిపి పోలిట్‌బ్యూరోసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. కలిగిరిలో జరుగుతున్న రిలే నిరాహారదీక్షలో ఆదివారం పాల్గొన్న సోమిరెడ్డిమాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్‌చేయించారన్నారు. అదేస్కిల్‌డెవలప్ మెంట్‌లో దేశంలోనే నెంబర్1 బెస్ట్ అవార్డు అందుకున్నారన్నారు. ఇప్పుడు అక్రమంగా బాబును జైల్లో పెట్టారన్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్లో ఎక్కడా అవినీతి జరగలేదని పేదబిడ్డలకు న్యాయం జరిగిందన్నారు. గతంలోనూ ఎన్నికలసమయంలో బాబుపై ఇదే విదమైన నిరాదార ఆరోపనలు చేశారని విమర్శించారు. అనంతరం కలిగిరి పట్టణంలో ఉదయగిరి టిడిపి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు ఆద్వర్యంలో కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి యువత, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## సిరిపురంలో గడపగడపకు మన ప్రభుత్వం



**కావలి రూరల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం సిరిపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఆదివారం 184వ రోజు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి గ్రామ ప్రజలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు హారతులు పట్టి దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు అందజేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరలా గెలిపించాలని కోరారు. ఎంపిపి ఆలూరి కొండమ్మ, ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, సర్పంచ్ రమేష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, వైసిపి నాయకులు చెన్ను ప్రసాద్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.